| 4G-1922-ET | PAPER-I<br>GENERAL STUDIES<br>(English & Telugu) | Question Booklet Number |
|---|---|---|
| PAPER CODE<br>**22191** | | |

*Duration : **150** Minutes* *Max. Marks : **150***


## అభ్యర్ధులకు సూచనలు

1. ప్రశ్నా పత్రాన్ని తెరచిన వెంటనే అందులోని **150** ప్రశ్నలు వాటికిచ్చిన ఆప్షన్లు అన్నీ సరిగ్గా ముద్రింపబడ్డాయో లేదో జాగ్రత్తగా పరిశీలించండి.
2. సమాధానాలను గుర్తించడానికి ప్రత్యేకంగా OMR సమాధాన పత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది. అందులో హాల్ టికెట్ నంబరు, క్వశ్చన్ బుక్ లెట్ నంబర్, వెన్యూ కోడ్, పేరు, అభ్యర్ధి సంతకం, ఇన్విజిలేటర్ సంతకాలకు సంబంధించిన వివరాలు నింపడానికి గడులు కేటాయింపబడి ఉంటాయి. గడులను నింపటానికి నీలి/నలుపు (బ్లూ/బ్లాక్) బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి.
3. ప్రశ్నా పత్రం లో కానీ OMR, సమాధాన పత్రం లో కానీ ఏవైనా లోపాలుంటే వాటిని మార్చవలసిందిగా వెంటనే ఇన్విజిలేటర్ ను కోరవచ్చు.
4. సమాధాన పత్రాలను ఆప్టికల్ మార్క్ స్కానర్ పరీక్షా పద్ధతి లో మూల్యాంకనం చేస్తారు. కాబట్టి దానిపైన ఉన్న వృత్తాలను (జవాబులకు సంబంధించిన వృత్తాలతో సహా) నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి. పెన్సిల్ లేదా ఇంకు పెన్ను లేదా జెల్ పెన్నులతో బబ్లింగ్ చేయడం పరీక్షలో అనుమతించబడదు. OMR సమాధాన పత్రములో అభ్యర్థి తప్పులు వ్రాసిన/దిద్దిన యెడల దానిని మార్చి ఇంకొకటి ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వడం జరగదు.
5. ప్రశ్నాపత్రం పై క్వశ్చన్ బుక్ లెట్ నంబర్ ముద్రింపబడి ఉంది. ఇది ప్రశ్నాపత్రం కవర్ పేజీ పై కుడి మూలన ముద్రింపబడి ఉంది. ఈ క్వశ్చన్ బుక్ లెట్ నంబర్ ను మీ సమాధాన పత్రం (OMR) యొక్క సైడ్1-లో దానికి కేటాయింపబడిన స్థలంలో బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో జాగ్రత్తగా నింపాలి.

   క్వశ్చన్ బుక్ లెట్ నంబర్ నింపడానికి ఉదా :


   *ఒకవేళ మీ క్వశ్చన్ బుక్ లెట్ నంబర్ '1234567' అయితే దాన్ని కింది విధంగా నింపాలి :*

   **Question Booklet Number**
   (It is Printed on your Question Booklet)

   *OMR సమాధాన పత్రం యొక్క సైడ్ 1-లో మీ బుక్ లెట్ నంబర్ను నింపక పోయినచో ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే మీ సమాధాన పత్రం మూల్యాంకనం నిలిపివేయబడును. ఒక వేళ దానిని సరిగ్గా గుర్తించేలా నింపక పోయినచో ఫలితం తప్పుగా వచ్చే అవకాశం లేదా మీ సమాధాన పత్రం తిరస్కరింపబడే అవకాశం వుంటుంది. దానికి అభ్యర్ధే పూర్తి భాద్యత వహించాల్సి వుంటుంది.*
6. ప్రతి ప్రశ్నకు నాలుగు ఐచ్చికాలు ఇవ్వబడతాయి. వీటిలో ఒకదానిని సమాధానంగా ఎంచుకోవాలి. సమాధాన పత్రంలో దానికి సంబంధించిన వృత్తాన్ని నింపవలెను. ఒకటి కన్నా ఎక్కువ వృత్తాలను నింపినచో ఆ సమాధానం పరిగణింపబడదు. వృత్తాలను పూర్తిగా నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి. మరే విధమైన గీతలు గీయటం గాని మరకలను అంటించటం గాని చేయరాదు.

**ఉదా** :- 1వ ప్రశ్నకు సమాధానం (2) అయితే దాన్ని ఈ క్రింది విధంగా నింపాలి :

**Q1** 



## INSTRUCTIONS TO CANDIDATES

1. Please check the Question Booklet immediately on opening and ensure that it contains all the **150** multiple choice questions printed on it.
2. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you. The OMR Answer Sheet contains boxes for filling Hall Ticket Number, Question Booklet Number, Venue Code, Name, Signature of the Candidate and Invigilator. Fill the boxes with Blue/Black ball point pen only.
3. If there is any defect in the Question Paper Booklet or OMR Answer Sheet, please ask the invigilator for replacement immediately.
4. Since the answer sheets are to be scanned (valued) with Optical Mark Scanner system, the candidates have to USE BALL POINT PEN (BLUE/BLACK) ONLY for darkening the circles in the OMR Answer Sheet including bubbling the answers. Bubbling with Pencil/Ink Pen/Gel Pen is not permitted in the examination. If any mistake is done by you on the OMR Answer Sheet, it will not be replaced.
5. The Question Booklet number is printed on the right corner of the cover page of the Question Booklet. Mark your Question Booklet number on side 1 of the OMR Answer Sheet by darkening the appropriate circles with Blue/Black ball point pen.

   *Example to fill up the Question Booklet number*


   *If your Question Booklet number is '1234567', please fill as shown below :*

   **Question Booklet Number**
   (It is Printed on your Question Booklet)

   *If you have not darkened the Question Booklet number on side 1 of the OMR Answer Sheet your Answer Sheet will be invalidated without any further notice. If it is darkened in a way that it leads to discrepancy in determining the exact Question Booklet number, then it may lead to wrong result/rejection of the Answer Sheet and candidate himself/herself will be responsible for the same.*
6. Each question is followed by 4 answer choices. Of these, you have to select one correct answer and mark it on the Answer Sheet by darkening the appropriate circle for the question. If more than one circle is darkened, that answer will not be valued at all. Use Blue/Black Ball point pen to fill the circle completely. Make no other stray marks.

   *e.g.* : If the answer for Question No. 1 is Answer choice (2), it should be marked as follows :

**Q1** 

1. మార్చి 2023 న జరిగిన తెలంగాణ రాష్ట్రప్రభుత్వ మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ నుండి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం ₹ 25 కోట్ల చొప్పున అతిథి గృహాలు నిర్మించాలని నిర్ణయించిన ప్రదేశం :

A. తిరుమల B. శిరిడి
C. శబరిమల D. కాశి

పై వాటిలో ఏవి సరైనవి ?

(1) A, B, C మరియు D
(2) A, B మరియు D మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే
(4) C మరియు D మాత్రమే

2. జర్నలిస్టు, ఉద్యమకారిణి గౌరీ లంకేష్ జీవిత చరిత్ర ఆధారంగా కవితా లంకేష్ రూపొందించిన "గౌరీ" డాక్యుమెంటరీకి "ఉత్తమ లాంగ్ డాక్యుమెంటరీ అవార్డు" ఇక్కడ బహూకరించబడింది :

(1) కలకత్తా అంతర్జాతీయ కల్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ (CICFF), 2023
(2) డర్బన్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్, 2023
(3) ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ జపాన్, 2023
(4) ద సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్, 2023

3. అరుణాచల్ ప్రదేశ్‌లోని టాగిన్ కమ్యూనిటీ ఆధారంగా తీసిన మొదటి చిత్రం ట్రైలర్‌ను కేంద్ర భూవిజ్ఞాన శాఖా మంత్రి కిరణ్ రిజిజు, మే 2023 లో విడుదల చేశారు. ఆ చిత్రం పేరు ఏమిటి ?

(1) ట్రూ లవ్ విల్ వెయిట్
(2) ఇతు జీవన్
(3) మోన్ తూ జొలె
(4) లవ్ ఇన్ 90s

4. 'ప్రపంచ వన్యప్రాణుల దినం' (World Wildlife Day) కు సంబంధించి కింది జతలలో ఏవి సరైనవి?

A. ప్రపంచ వన్యప్రాణుల దినం : మార్చి 3
B. 2023 సంవత్సరానికి థీమ్ : భూమిపై ఉన్న సమస్త జీవరాశుల మనుగడ

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూను
(2) A మాత్రమే
(3) A మరియు B రెండూ కావు
(4) B మాత్రమే

5. జల శక్తి మంత్రిత్వ శాఖ 2023, మే లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ (SBM-G) దశ-II లో దేశంలో పెద్ద రాష్ట్రాల కేటగరీ కింద బహిరంగ విసర్జన రహిత (ODF) రాష్ట్రాలుగా అగ్రస్థానంలో నిలిచిన వాటిని అవరోహణ క్రమంలో అమర్చండి :

A. కర్ణాటక B. తెలంగాణ
C. ఉత్తర ప్రదేశ్ D. తమిళనాడు

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) A, B, D, C (2) B, A, D, C
(3) D, A, C, B (4) D, B, A, C

6. ఆరోగ్య హక్కు (Right to Health) బిల్లును ఆమోదించిన మొదటి రాష్ట్రం ఏది?

(1) ఉత్తర ప్రదేశ్ (2) కేరళ
(3) ఆంధ్ర ప్రదేశ్ (4) రాజస్థాన్

7. 'బలగం' చిత్రానికి సంబంధించి క్రింది జతలలో ఏవి సరిగ్గా జతపరచబడినవి ?

A. దర్శకుడు : వేణు యెల్డండి
B. నిర్మాత : దిల్ రాజు/హన్షితా రెడ్డి/హర్షిత్ రెడ్డి
C. సంగీత దర్శకుడు : భీమ్స్ సిసిరోలియో
D. కొమరయ్య పాత్రను పోషించినారు : అరుసం మధుసుధన్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A, B మరియు C మాత్రమే
(4) A, B మరియు D మాత్రమే

8. 2022 డిసెంబర్‌లో కింద పేర్కొన్న ఆరోగ్య సంబంధిత ఇన్స్టిట్యూట్‌లు ప్రారంభించబడ్డాయి. ఈ నేపథ్యంలో కింద తెలిపిన జతలలో ఏవి సరైనవి ?

A. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద : అహమదాబాద్
B. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి : గోవాలోని ధర్గల్
C. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్ : ఘాజియాబాద్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు C
(2) A మరియు B మాత్రమే
(3) A మరియు C మాత్రమే
(4) C మాత్రమే

**1.** The Telangana State Cabinet in its meeting held in March 2023 decided to construct guest houses @ ₹ 25 crore each for the convenience of pilgrims from Telangana in :

A. Tirumala B. Shiridi

C. Sabarimala D. Kashi

Which of the above are correct ?

(1) A, B, C and D

(2) A, B and D only

(3) B, C and D only

(4) C and D only

**2.** "Gauri", a documentary based on journalist and activist Gauri Lankesh, directed by Kavitha Lankesh, has won the "Best Long Documentary Award" at :

(1) Calcutta International Cult Film Festival (CICFF), 2023

(2) Durban International Film Festival, 2023

(3) Indian Film Festival of Japan, 2023

(4) The South Asian Film Festival of Montreal, 2023

**3.** Which of the following is the first movie based on the Tagin community of Arunachal Pradesh, whose trailer was launched by the Union Minister of Earth Sciences, Kiren Rijiju in May 2023 ?

(1) True Love Will Wait

(2) Itu Jiwan

(3) Mon Tu Jole

(4) Love in 90s

**4.** Which of the following pairs are correct with respect to 'World Wildlife Day' ?

A. World Wildlife Day : March 3

B. Theme for the year 2023 : Sustaining All Life on Earth

Choose the correct answer :

(1) Both A and B

(2) A only

(3) Neither A nor B

(4) B only

**5.** As per a report released by the Ministry of Jal Shakti in May 2023, arrange the following States which ranked top in the country in Open Defecation Free (ODF) status under the big states category of the Swachh Bharat Mission Gramin (SBM-G) Phase-II in descending order :

A. Karnataka B. Telangana

C. Uttar Pradesh D. Tamil Nadu

Choose the correct order :

(1) A, B, D, C (2) B, A, D, C

(3) D, A, C, B (4) D, B, A, C

**6.** Which of the following States became the first to pass Right to Health (RTH) Bill ?

(1) Uttar Pradesh (2) Kerala

(3) Andhra Pradesh (4) Rajasthan

**7.** Which of the following pairs are matched correctly in relation to the movie 'Balagam' ?

A. Director : Venu Yeldandi

B. Producer : Dil Raju / Hanshitha Reddy / Harshith Reddy

C. Music Director : Bheems Ceciroleo

D. Komarayya's role played by : Arusam Madhusudan

Choose the correct answer :

(1) A and B only

(2) A, B, C and D

(3) A, B and C only

(4) A, B and D only

**8.** The following health related institutes were inaugurated in December, 2022. In this context, which of the following pairs is/are correct ?

A. All India Institute of Ayurveda : Ahmedabad

B. National Institute of Homeopathy : Dhargal in Goa

C. National Institute of Unani Medicine : Ghaziabad

Choose the correct answer :

(1) A, B and C

(2) A and B only

(3) A and C only

(4) C only

9. నిఖత్ జరీన్ IBA ప్రపంచమహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్ 2023 గెలుచుకుంది :

A. 52 కిలో గ్రాముల కేటగరీలో.

B. 50 కిలో గ్రాముల కేటగరీలో.

C. మార్చి 2023 లో ఇది కొత్త ఢిల్లీలో జరిగింది.

D. మార్చి 2023 లో ఇది ఇస్తాంబుల్‌లో జరిగింది.

E. థాయిలాండ్‌కు చెందిన గుయెన్ తి తం (Nguyen Thi Tham) ను ఓడించడం ద్వారా.

పై వాటిలో ఏవి సరైనవి ?

(1) A, C మరియు E మాత్రమే

(2) B, C మరియు E మాత్రమే

(3) B మరియు C మాత్రమే

(4) A మరియు D మాత్రమే

10. కింది వారిలో ఎవరు 2022 లో తెలంగాణ రాష్ట్రానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించబడ్డారు?

(1) హిమ కోహ్లి

(2) ఉజ్జల్ భూయాన్

(3) సతీష్ చంద్ర శర్మ

(4) నూతలపాటి వెంకటరమణ

11. 2022 డిసెంబర్‌లో భారత ప్రభుత్వం కింది గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు 'సూత్రప్రాయ' ఆమోదం తెలిపింది :

A. ఆంధ్ర ప్రదేశ్‌లో భోగాపురం

B. పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూర్

C. తెలంగాణలో వరంగల్

D. గుజరాత్‌లో ధోలేరా

పై వాటిలో ఏవి సరైనవి ?

(1) A, B, C మరియు D

(2) A, B మరియు D మాత్రమే

(3) A, B మరియు C మాత్రమే

(4) C మరియు D మాత్రమే

12. మే, 3 న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా 2022-23 ఆర్థిక సంవత్సరపు 'కరెన్సీ మరియు ఫైనాన్స్' నివేదికను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కింది ప్రతిపాదనలను పరిగణించండి :

A. ఈ నివేదిక థీమ్ 'టువర్డ్స్ ఎ గ్రీనర్ క్లీనర్ ఇండియా'.

B. వాతావరణ మార్పులు, దాని స్థూల ఆర్థిక ప్రభావాలు, ఆర్థిక స్థిరత్వ ప్రభావాలు, వాతావరణ ప్రమాదాలను తగ్గించే విధాన ఎంపికలపై ఈ నివేదిక దృష్టి సారించింది.

C. ఈ నివేదిక ప్రకారం 2025 వరకు ఇండియా గ్రీన్ ఫైనాన్సింగ్ అవసరాలు ఏటా స్థూలదేశీయోత్పత్తి (GDP) లో 10 శాతం ఉంటాయని అంచనా.

పై ప్రతిపాదనలలో ఏది సరైనది/ఏవి సరైనవి ?

(1) A మరియు B మాత్రమే

(2) A, B మరియు C

(3) A మాత్రమే

(4) B మరియు C మాత్రమే

13. కింది వారిలో ఎవరు స్వదేశీ వందే భారత్ రైలు యొక్క ఆసియాలోనే మొట్టమొదటి మహిళా లోకో పైలెట్ ?

(1) లిఖిత సేన్

(2) సురేఖ యాదవ్

(3) రక్షితా సింగ్

(4) బిందు నాయర్

14. భారత దేశంలో మొదటి లిథియం నిక్షేపాలు జమ్మూ కాశ్మీర్‌లో కనుగొనబడిన తరవాత, భౌగోళిక సర్వే ఆఫ్ ఇండియా (GSI) కింది వాటిలో ఒక చోట కీలకమైన ఖనిజం యొక్క మరొక నిల్వను కనుగొన్నది :

(1) రెసుబెల్‌పర, ఉత్తర గరో కొండలు, మేఘాలయ

(2) రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా, డేగానాలో గల రేవంత్ కొండలలో

(3) జార్ఖండ్‌లోని పుర్బిసింగ్‌భుం జిల్లా, ఘత్‌షిల్లా కొండలలో

(4) ఒడిశాలోని సునబెడా మరియు కోరాపుట్‌ల మధ్యగల డుమురిపుట్ కొండలలో

**9.** Nikhat Zareen won the IBA Women's World Boxing Championship, 2023 :

A. In the 52 kg category.

B. In the 50 kg category.

C. Held in New Delhi in March, 2023.

D. Held in Istanbul in March, 2023.

E. Defeating Nguyen Thi Tham of Thailand.

Which of the above are correct ?

(1) A, C and E only

(2) B, C and E only

(3) B and C only

(4) A and D only

**10.** Who among the following was appointed as the Chief Justice of the High Court for the State of Telangana in 2022 ?

(1) Hima Kohli

(2) Ujjal Bhuyan

(3) Satish Chandra Sharma

(4) Nuthalapati Venkata Ramana

**11.** In December 2022, the Government of India accorded 'in-principle' approval for setting up of the following greenfield airports :

A. Bhogapuram in Andhra Pradesh

B. Durgapur in West Bengal

C. Warangal in Telangana

D. Dholera in Gujarat

Which of the above are correct ?

(1) A, B, C and D

(2) A, B and D only

(3) A, B and C only

(4) C and D only

**12.** The Reserve Bank of India (RBI), on May 3, released a report on currency and finance for the Financial Year (FY) 2022-23. Consider the following statements in relation to it :

A. The theme of the report is 'Towards a Greener Cleaner India'.

B. The report focuses on climate change, its macroeconomic effects, implications for financial stability and policy options to mitigate climate risks.

C. According to the report, India's green financing requirement is estimated to be at least 10% of GDP annually till 2025.

Which of the above statements is/are correct ?

(1) A and B only

(2) A, B and C

(3) A only

(4) B and C only

**13.** Who among the following is Asia's First Female Loco Pilot of the indigenous Vande Bharat Train ?

(1) Likhita Sen (2) Surekha Yadav

(3) Rakshita Singh (4) Bindu Nayar

**14.** After India's first lithium reserves were discovered in Jammu and Kashmir, the Geological Survey of India (GSI) has found another reserve of the crucial mineral at the following :

(1) Resubelpara, North Garo Hills, Meghalaya

(2) Revant Hills in Degana in Rajasthan's Nagaur district

(3) Ghatshilla Hills in the Purbi Singhbhum district of Jharkhand

(4) Dumuriput Hills, lying between Sunabeda and Koraput, Odisha

**15.** పారిస్ ఒప్పందం లక్ష్యం/లక్ష్యాలకు సంబంధించి కింది వాటిలో ఏది సరైనది/ఏవి సరైనవి ?

A. "ప్రపంచ సగటు ఉష్ణోగ్రత పెరుగుదలను పరిశ్రమ పూర్వ స్థాయిల కంటే 2 డిగ్రీల సెంటిగ్రేడ్ (2°C) కంటే తక్కువగా ఉంచడం".

B. "ఉష్ణోగ్రత పెరుగుదలను పరిశ్రమ పూర్వ స్థాయిల కంటే 1·5 డిగ్రీల సెంటిగ్రేడ్ (1·5°C) పరిమితం చేయడానికి" ప్రయత్నాలు కొనసాగించడం.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే

(2) B మాత్రమే

(3) A మరియు B రెండూను

(4) A మరియు B రెండూ కావు

**16.** ప్రపంచలింగ అంతర నివేదిక (Global Gender Gap Report) 2022 కు సంబంధించి కింది వాటిలో ఏది సరైనది ?

A. ప్రపంచ లింగ అంతర ఇండెక్స్ భావన 2006 లో ప్రవేశపెట్టబడింది.

B. 2022 ఇండెక్స్ ప్రకారం రాజకీయ పురోగతి 50 శాతం మార్కుకు దగ్గరిగా ఉంది.

C. విద్యాభ్యాసం, ఆరోగ్యం, మనుగడ లింగ అంతరాలు దాదాపు 95 శాతంగా ఉన్నాయి.

D. విద్యాభ్యాస లింగ అంతరాన్ని పూడ్చడానికి 22 సంవత్సరాలు పడుతుంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C మరియు D

(2) A, B మరియు D మాత్రమే

(3) A, C మరియు D మాత్రమే

(4) B మరియు C మాత్రమే

**17.** రష్యాకు చెందిన స్బేర్‌బ్యాంక్ తన ప్రత్యర్థి టెక్నాలజీని చాట్ జి.పి.టీ. కి విడుదల చేసింది. దీనికి ఇలా పేరు పెట్టారు :

(1) చాట్సానిక్ (ChatSonic)

(2) చించిల్లా (Chinchilla)

(3) డైలో జి.పి.టీ. (DialoGPT)

(4) గిగా చాట్ (GigaChat)

**18.** కింది వారిలో 2023 సంవత్సరానికి గాను గణాంక శాస్త్రంలో నోబెల్ బహుమతిగా పిలువబడే అంతర్జాతీయ పురస్కారం ఎవరికి లభించింది ?

(1) ఇండియన్–అమెరికన్ కల్యంపూడి రాధాకృష్ణారావు

(2) ఇండో–జర్మన్ పంకజ్ కొఠారి

(3) ఇండియన్–అమెరికన్ ఆరతి ప్రభాకర్

(4) ఇండో–జర్మన్ రుపక్ భాట్టాచార్య

**19.** భారత ఎన్నికల సంఘం (ECI) రాజకీయ పార్టీల మార్గదర్శకాలు, ఎన్నికల చిహ్నాలు, 2019 హ్యాండ్‌బుక్ ప్రకారం భారత దేశంలో ఒక రాజకీయ పార్టీ జాతీయ పార్టీగా ఎప్పుడు అర్హత సాధిస్తుంది ?

A. ఒకవేళ అది 4 లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో గుర్తింపు పొందితే.

B. ఒకవేళ గత లోక్ సభ లేదా అసెంబ్లీ ఎన్నికల్లో ఏదైనా మూడు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల్లో దాని అభ్యర్థులు మొత్తం చెల్లుబాటు అయ్యే ఓట్లలో కనీసం 5 శాతం ఓట్లు సాధించినట్లయితే.

C. ఒకవేళ గత లోకసభ ఎన్నికల్లో కనీసం నలుగురు MP లను కలిగి ఉంటే.

D. ఒకవేళ లోక్‌సభలో మూడు రాష్ట్రాలకు తగ్గకుండా కనీసం 2 శాతం సీట్లు గెలుచుకుంటే.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు D మాత్రమే

(2) A మరియు D మాత్రమే

(3) B మరియు C మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

**15.** Which is/are correct about the goal/goals of Paris Climate Agreement ?

A. To hold "the increase in the global average temperature to well below 2°C above pre-industrial levels".

B. To pursue efforts "to limit the temperature increase to 1·5°C above pre-industrial levels".

Choose the correct answer :

(1) A only

(2) B only

(3) Both A and B

(4) Neither A nor B

**16.** Which of the following are correct with reference to Global Gender Gap Report 2022 ?

A. The Global Gender Gap Index was launched in 2006.

B. As per the 2022 index, the political empowerment is close to the 50% mark.

C. The educational attainment and health and survival gender gaps are nearly 95%.

D. It will take 22 years to close the educational attainment gender gap.

Choose the correct answer :

(1) A, B, C and D

(2) A, B and D only

(3) A, C and D only

(4) B and C only

**17.** Russia's SberBank released its rival technology to ChatGPT. It is named as :

(1) ChatSonic

(2) Chinchilla

(3) DialoGPT

(4) GigaChat

**18.** Who among the following has been awarded the 2023 International Prize in Statistics, often referred to as the Nobel Prize of Statistics ?

(1) Indian-American Calyampudi Radhakrishna Rao

(2) Indo-German Pankaj Kothari

(3) Indian-American Arati Prabhakar

(4) Indo-German Rupak Bhattacharya

**19.** When does a political party qualify as a national party in India as per the guidelines of the Election Commission of India (ECI) Political Parties and Election Symbols, 2019 handbook ?

A. If it is recognised in 4 or more States.

B. If its candidates have polled at least 5% of the total valid votes in any three (3) or more States in the last Lok Sabha or Assembly elections.

C. If it has at least 4 MPs in the last Lok Sabha polls.

D. If it has won at least 2% of the total seats in the Lok Sabha from not less than three States.

Choose the correct answer :

(1) A, B and D only

(2) A and D only

(3) B and C only

(4) A, C and D only

**20.** 2022 లో ప్రారంభించబడిన కింది రక్షణ సంబంధిత కార్యకలాపాలను కాలక్రమంలో ఏర్పాటు చేయండి :

A. అగ్నిపథ్ – ప్రధాన పరివర్తన సంస్కరణ

B. ఇండియన్ నేవల్ ఎయిర్ స్క్వాడ్రన్ (INAS) 325

C. INS విక్రాంత్ ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్

D. ప్రచండ్ – లైట్ కోంబాట్ హెలికాప్టర్ (LCH)

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C, D

(2) B, C, A, D

(3) B, A, C, D

(4) B, C, D, A

**21.** ఆక్స్‌ఫర్డ్ వర్డ్స్ అఫ్ ది ఇయర్ కు సంబంధించి కింది జతలను పరిగణించండి :

A. ఆక్స్‌ఫర్డ్ వర్డ్ అఫ్ ది ఇయర్ 2022 : గాబ్లిన్ మోడ్ (Goblin Mode)

B. ఆక్స్‌ఫర్డ్ వర్డ్ అఫ్ ది ఇయర్ 2021 : వాక్స్ (Vax)

C. ఆక్స్‌ఫర్డ్ వర్డ్ అఫ్ ది ఇయర్ 2020 : లాక్‌డౌన్ (Lockdown)

D. ఆక్స్‌ఫర్డ్ వర్డ్ అఫ్ ది ఇయర్ 2019 : క్లయిమేట్ స్ట్రైక్ (Climate Strike)

E. ఆక్స్‌ఫర్డ్ వర్డ్ అఫ్ ది ఇయర్ 2018 : టాక్సిక్ (Toxic)

సరైన జతలను ఎంచుకొనుము :

(1) A, B, C, D మరియు E

(2) A, B మరియు C మాత్రమే

(3) A, B మరియు E మాత్రమే

(4) C, D మరియు E మాత్రమే

**22.** 2023 మే లో USA కు చెందిన కింది ప్రపంచ మీడియా మరియు ఎంటర్‌టెయిన్‌మెంట్ కంపెనీలలో ఏది హైదరాబాద్‌లో తన ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సెంటర్ (IDC) ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది ?

(1) ఫాక్స్ కార్పోరేషన్ (Fox Corporation)

(2) కోంకాస్ట్ కార్పోరేషన్ (Comcast Corporation)

(3) పారామౌంట్ గ్లోబల్ (Paramount Global)

(4) వార్నర్ బ్రోస్. (బ్రదర్స్) డిస్కవరి (Warner Bros. Discovery)

**23.** ఫిబ్రవరి, 2023 లో ఏర్పాటు చేసిన మునిచ్ భద్రత సభ వార్షిక సమావేశానికి సంబంధించిన కింది ప్రతిపాదనలను పరిశీలించండి :

A. ప్రస్తుతం కొనసాగుతున్న స్వేచ్ఛాయుత అంతర్జాతీయ క్రమం భగ్నం చేయబూనుతున్న చైనా, రష్యా ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకోవడానికి అవసరమైన ప్రణాళిక వ్యూహారచనను చర్చించడం ఈ సమావేశం ఉద్దేశం.

B. ఈ సమావేశం ప్రధాన చర్చనీయాంశాల (agenda) కు వ్యతిరేకంగా, నిరసనగా ఈ సమావేశంలో పాల్గొన్న రష్యా, ఇరానియన్ ప్రతినిధులు సమావేశం నుండి వెళ్ళి పోయారు.

C. రష్యా, ఇరానియన్ పౌరసమాజ ప్రతినిధులు వారి భావాలను వ్యక్తపరచడానికి ఈ సమావేశంలో అనుమతించబడింది.

D. గ్లోబల్ సౌత్ (దక్షిణ ప్రపంచం)కు సంబంధించి ఎన్నో ప్రధాన సమావేశాలు కేటాయించబడినాయి.

పైన ఇవ్వబడిన ప్రతిపాదనలలో ఏవి సరైనవి ?

(1) A మరియు D మాత్రమే

(2) A, B మరియు D మాత్రమే

(3) A, B మరియు C మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

**24.** షాంగాయ్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (SCO) సమావేశాలకు తుర్క్‌మెనిస్తాన్ శాశ్వత ఆహ్వానితుడైనప్పటికి ఏప్రిల్ 2023 వరకు కూడా దానిలో ఒక సాధారణ సభ్య దేశంగా ఎందుకు కాలేకపోయింది ?

A. తుర్క్‌మెనిస్తాన్ మధ్య ఆసియాలో ఒక సార్వభౌమ జాతి రాజ్యంగా తన తటస్థ విధానాన్ని దృఢ పరచుకోదలచుకుంది.

B. ఉయ్‌ఘర్ ముస్లింల యెడల చైనా చేసిన ఆగడాలు, దుష్ప్రవర్తన మానవహక్కుల ఉల్లంఘన వంటి విషయాలను తుర్క్‌మెనిస్తాన్ బాహాటంగానే వ్యక్తికరించింది. ఈ రాజకీయ కోణమే ఇది షాంగాయ్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్‌లో చేరడానికి ఒక ఆంక్షగా మిగిలిపోయింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే

(2) B మాత్రమే

(3) A మరియు B రెండూను

(4) A మరియు B రెండునూ కావు

20. Arrange the following defence related activities launched during 2022 in chronological order :

A. Agnipath – Major Transformative Reform
B. Indian Naval Air Squadron (INAS) 325
C. INS Vikrant Aircraft Carrier
D. Prachand – Light Combat Helicopter (LCH)

Choose the correct order :

(1) A, B, C, D
(2) B, C, A, D
(3) B, A, C, D
(4) B, C, D, A

21. Consider the following pairs relating to the Oxford words of the years :

A. Oxford word of the year 2022 : Goblin Mode
B. Oxford word of the year 2021 : Vax
C. Oxford word of the year 2020 : Lockdown
D. Oxford word of the year 2019 : Climate Strike
E. Oxford word of the year 2018 : Toxic

Choose the correct pairs :

(1) A, B, C, D and E
(2) A, B and C only
(3) A, B and E only
(4) C, D and E only

22. Which of the following global media and entertainment companies from the USA announced in May 2023 to set up its International Development Centre (IDC) in Hyderabad ?

(1) Fox Corporation
(2) Comcast Corporation
(3) Paramount Global
(4) Warner Bros. Discovery

23. Consider the following statements about annual meeting of Munich Security Conference held in February 2023 :

A. The aim of this conference was to discuss and plan strategies that will successfully thwart Russia's and China's attempt to revise the existing arrangement of liberal international order.
B. Russian and Iranian government representatives present in the conference walked out of the meeting in protest of the main agenda.
C. Representatives from Russian and Iranian civil society were allowed to air their concerns in the conference.
D. Several important sessions were devoted to the Global South as well.

Which of the above statements are correct ?

(1) A and D only
(2) A, B and D only
(3) A, B and C only
(4) A, C and D only

24. Why has Turkmenistan not become a formal member of Shanghai Cooperation Organisation (SCO) till April 2023 although continues to be a permanent invitee in SCO summits ?

A. As a sovereign nation state in Central Asia, Turkmenistan aspires to remain steadfast in its policy of neutrality.
B. Turkmenistan has openly asserted that China's mistreatment of Uighur Muslims along with its appalling human rights records politically restricts Turkmenistan to join SCO.

Choose the correct answer :

(1) A only
(2) B only
(3) Both A and B
(4) Neither A nor B

25. నాటో (NATO) ఇటీవల ప్రస్ఫుటం చేసిన కింది రాజకీయ సంఘటనలకు సంబంధించించి, క్రింది ప్రతిపాదనలను పరిగణించండి.

A. నార్త్ అట్లాంటిక్ ట్రీటి ఆర్గనైజేషన్ (NATO) లో ఫిన్‌లాండ్ 32 వ సభ్యదేశంగా చేరింది.

B. ఐరోపా ఖండానికి చెందని టర్కీ వేసిన ఓటు ఫిన్లాండ్ నాటోలో సభ్యదేశంగా చేరడానికి కీలకంగా మారింది.

C. స్వీడన్ నాటోలో సభ్యదేశంగా చేరడానికి పెట్టుకున్న దరఖాస్తును టర్కీ, హంగెరీలు తిరస్కరించాయి.

D. నాటో (NATO) యొక్క నిరంతర తూర్పుదిశ విస్తరణ యెడల రష్యా తీవ్ర ఆక్షేపణను తెలియజేసింది.

పైన ఇవ్వబడిన ప్రతిపాదనలలో ఏవి సరైనవి ?

(1) A మరియు B మాత్రమే

(2) B, C మరియు D మాత్రమే

(3) A, C మరియు D మాత్రమే

(4) A మరియు D మాత్రమే

26. ఇండో-ఫసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక దుశ్చర్యను నిలువరించడానికి కింద పేర్కోన్న ఏ దేశాలు క్రమం తప్పకుండా 'బాలికటన్' (Balikatan) అనే వార్షిక సమిష్టి సైనిక కవాతు నిర్వహిస్తున్నాయి ?

A. అమెరికా మరియు వియత్నాం

B. అమెరికా మరియు ఇండోనేషియా

C. అమెరికా మరియు పిలిప్పైన్స్

D. అమెరికా మరియు థాయ్‌లాండ్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) A మరియు B మాత్రమే

(3) C మాత్రమే (4) B మరియు D మాత్రమే

27. ఇండో-పసిఫిక్ ఆర్థిక చట్రం (Economic Framework) (IPEF) కు సంబంధించిన నాలుగు స్తంభాలు ఏమిటి ?

(1) పర్యావరణం, ఇంధన వనరులు, ఆర్థికవ్యవస్థ మరియు సముద్ర సరిహద్దు భద్రత

(2) వర్తకం, సరఫరాగొలుసు, స్వచ్ఛ ఆర్థిక వ్యవస్థ (Clean Economy) మరియు న్యాయ ఆర్థిక వ్యవస్థ (Fair Economy)

(3) వర్తకం, ఆర్థిక వ్యవస్థ, ఇంధన వనరులు మరియు దౌత్యం

(4) వర్తకం, ఆర్థిక వ్యవస్థ, ఇంధన వనరులు మరియు పర్యావరణం

28. క్వాడ్ (QUAD) సభ్యదేశాలు కింది వాటిలో ఏవి ?

(1) ఇండియా, ఆస్ట్రేలియా, అమెరికా మరియు న్యూజిలాండ్

(2) ఇండియా, ఆస్ట్రేలియా, అమెరికా మరియు దక్షిణ కొరియా

(3) ఇండియా, ఆస్ట్రేలియా, అమెరికా మరియు బ్రిటన్

(4) ఇండియా, ఆస్ట్రేలియా, అమెరికా మరియు జపాన్

29. ఆధునిక మానవుని మానవ పరిణామంలో సరైన దశల క్రమం :

(1) రామాపిథికస్ → ఆస్ట్రలోపిథికస్ → హోమోఎరక్టస్ → హోమో నియాన్‌డర్థలెన్సిస్ → హోమోసెపియన్స్

(2) రామాపిథికస్ → హోమోఎరక్టస్ → ఆస్ట్రలోపిథికస్ → హోమో నియాన్‌డర్థలెన్సిస్ → హోమోసెపియన్స్

(3) హోమోఎరక్టస్ → ఆస్ట్రలోపిథికస్ → రామాపిథికస్ → హోమో నియాన్‌డర్థలెన్సిస్ → హోమోసెపియన్స్

(4) ఆస్ట్రలోపిథికస్ → హోమోఎరక్టస్ → రామాపిథికస్ → హోమో నియాన్‌డర్థలెన్సిస్ → హోమోసెపియన్స్

30. వృక్షాలకు చెందిన బెరడు (బార్క్) ఉపయోగాన్ని క్రింది వాక్యాలలో తెలపడమయినది :

A. బెరడు చెట్టు లోనికి నీటి సరఫరాను ప్రోత్సహించును.

B. బెరడు చెట్టులోనికి నీరు మరియు వ్యాధి కారక క్రిములు చేరికను అరికడుతుంది.

పై ప్రతిపాదనలలో ఏది సరైనది/ఏవి సరైనవి ?

(1) A మాత్రమే సరైనది

(2) B మాత్రమే సరైనది

(3) A, B లు రెండునూ సరైనవి

(4) A, B లలో ఏదీ సరైనది కాదు

31. మానవులలో బోదకాలు దీని ద్వారా వ్యాప్తి చెందును :

(1) అనాఫిలస్ దోమ

(2) క్యూలెక్స్ దోమ

(3) ఏడిస్ దోమ

(4) మాన్‌సొనియా దోమ

32. ఈ క్రింది మొక్కలు మరియు వాటి ఆర్థిక ప్రాముఖ్యతను జతపరచండి :

| | మొక్క పేరు | | ఆర్థిక ప్రాముఖ్యత |
|---|---|---|---|
| A. | హిమటాక్సిలిన్ | I. | పచ్చ కామెర్లు |
| B. | నేల ఉసిరి | II. | జ్ఞాపక శక్తిని వృద్ధి చేయును |
| C. | బ్రహ్మి | III. | గొంతు వ్యాధి |
| D. | కరక | IV. | నేత్ర వ్యాధి |
| | | V. | కణ శాస్త్ర తయారీలో వర్ణదముగా |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-V; B-I; C-II; D-III

(2) A-I; B-V; C-IV; D-II

(3) A-III; B-II; C-I; D-V

(4) A-II; B-I; C-III; D-IV

**25.** Consider the following statements about political events regarding NATO that unfolded recently :

A. Finland has become 32nd member of North Atlantic Treaty Organisation (NATO).

B. Non-European member Turkey's vote played a crucial role in admitting Finland as a NATO member.

C. Turkey and Hungary rejected Sweden's application to become a NATO member.

D. Russia voiced serious objection towards NATO's continuous eastward expansion.

Which of the above statements are correct ?

(1) A and B only

(2) B, C and D only

(3) A, C and D only

(4) A and D only

**26.** To counter China's military aggression in Indo-Pacific, which among the following countries have been regularly conducting annual joint military drills called 'Balikatan' ?

A. USA and Vietnam

B. USA and Indonesia

C. USA and Philippines

D. USA and Thailand

Choose the correct answer :

(1) A only (2) A and B only

(3) C only (4) B and D only

**27.** What are the four pillars of Indo-Pacific Economic Framework (IPEF) ?

(1) Environment, Energy, Economy and Maritime Security

(2) Trade, Supply Chains, Clean Economy and Fair Economy

(3) Trade, Economy, Energy and Diplomacy

(4) Trade, Economy, Energy and Environment

**28.** Who are the members of the QUAD ?

(1) India, Australia, US and New Zealand

(2) India, Australia, US and South Korea

(3) India, Australia, US and Britain

(4) India, Australia, US and Japan

**29.** The correct sequence of stages in human evolution of modern man is :

(1) Ramapithecus → Australopithecus → Homo erectus → Homo neanderthalensis → Homo sapiens

(2) Ramapithecus → Homo erectus → Australopithecus → Homo neanderthalensis → Homo sapiens

(3) Homo erectus → Australopithecus → Ramapithecus → Homo neanderthalensis → Homo sapiens

(4) Australopithecus → Homo erectus → Ramapithecus → Homo neanderthalensis → Homo sapiens

**30.** The role of bark (cork) of the plants is stated hereunder :

A. Bark helps in the transport of water in the plant.

B. Bark prevents entry of water and pathogenic organisms into the plant.

Which of the above statements is/are correct ?

(1) Only A is correct

(2) Only B is correct

(3) Both A and B are correct

(4) Neither A nor B is correct

**31.** Elephantiasis in humans is transmitted by :

(1) Anopheles mosquito

(2) Culex mosquito

(3) Aedes mosquito

(4) Mansonia mosquito

**32.** Match the following plants and their economic importance :

| | *Plant name* | | *Economic importance* |
|---|---|---|---|
| A. | Haematoxylin | I. | Jaundice |
| B. | Nela Usiri | II. | Improves memory power |
| C. | Brahmi | III. | Throat disease |
| D. | Karaka | IV. | Eye disease |
| | | V. | Stain in cytological preparation |

Choose the correct answer :

(1) A-V; B-I; C-II; D-III

(2) A-I; B-V; C-IV; D-II

(3) A-III; B-II; C-I; D-V

(4) A-II; B-I; C-III; D-IV

**33.** ఈ క్రింది విటమిన్‌లు వాటి సరైన క్రియలను జతచేయండి :

| విటమిన్ | క్రియ |
|---|---|
| A. విటమిన్ A | I. రక్తం గడ్డకట్టడం |
| B. విటమిన్ K | II. రాత్రి దృష్టి |
| C. విటమిన్ C | III. కాల్షియం శోషణ |
| D. విటమిన్ D | IV. రోగనిరోధక వ్యవస్థపనితీరు |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-II; C-I; D-III
(2) A-I; B-II; C-III; D-IV
(3) A-II; B-I; C-IV; D-III
(4) A-II; B-IV; C-III; D-I

**34.** క్రింది వాటిని సరిపోల్చండి :

| మూలకాలు | క్రియలు |
|---|---|
| A. ఇనుము | I. హీమోగ్లోబిన్ |
| B. మెగ్నీషియం | II. క్లోరోఫిల్ |
| C. కోబాల్ట్ | III. విటమిన్ $B_{12}$ |
| | IV. లింఫోసైట్‌లు |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-I; B-II; C-III
(2) A-IV; B-II; C-III
(3) A-I; B-III; C-II
(4) A-III; B-II; C-IV

**35.** ఎడమ పట్టీ క్రింద తెలుపబడిన సమ్మేళనాలను కుడి పట్టీ క్రింద చూపబడిన ప్రమేయ సమూహాలతో జతపర్చండి :

| | |
|---|---|
| A. అమైన్లు | I. $C-NH_2$ |
| B. ఎస్టర్లు | II. $C-COO-C$ |
| C. ఆల్కహాలులు | III. $C-OH$ |
| D. ఈథర్లు | IV. $C-O-C$ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-III; C-II; D-I
(2) A-III; B-I; C-IV; D-II
(3) A-II; B-IV; C-I; D-III
(4) A-I; B-II; C-III; D-IV

**36.** ఆర్కిమెడిస్ సూత్రాన్ని ఓడలు, జలాంతర్గాముల తయారీలో ఎందుకు ఉపయోగిస్తారు ?

(1) పదార్థాల స్వచ్ఛతను కనుగొనడంలో తోడ్పడుతుంది.
(2) నీటి సాంద్రతను తెలుపుతుంది కావున.
(3) ద్రవాలలో వస్తువు తేలేందుకు పరిస్థితిని తెలియ చేస్తుంది.
(4) ఓడలు, జలాంతర్గాముల మోటారును నడిపే సూత్రాన్ని తెలియ చేస్తుంది.

**37.** ఈ క్రింది వానిలో ఏవి చిరుధాన్యాలు ?

A. సజ్జలు  B. రాగులు
C. కొర్రలు  D. ఓట్లు

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు C  (2) B, C మరియు D
(3) A, B మరియు D  (4) A, C మరియు D

**38.** పుటాకార దర్పణపు ప్రధాన అక్షం మీద ఒక వస్తువును ఎక్కడ వుంచితే, దాని నిజ ప్రతిబింబం ఆ దర్పణపు వక్రతా కేంద్రం (C) వద్ద ఏర్పడును ?

(1) అనంత దూరంలో
(2) నాభ్యాంతరం (F) వద్ద
(3) వక్రతా కేంద్రం (C) నాభ్యాంతరం (F) ల మధ్య
(4) వక్రతా కేంద్రం (C) వద్ద

**39.** గోళము లోని ఈ కింది ఏ పొరలలో మాంటిల్ మరియు క్రస్ట్‌లు వుంటాయి ?

(1) లిథోస్ఫియర్  (2) ట్రోపోస్ఫియర్
(3) స్ట్రాటోస్ఫియర్  (4) థర్మోస్ఫియర్

**40.** విభాజ్య కణజాలాలకు సంబంధించిన క్రింది ప్రతిపాదనలను పరిగణించండి :

A. ప్రకాండ పెరిగే అగ్రభాగాన వున్న విభాజ్యకణజాలాన్ని అగ్రవిభాజ్య కణజాలం అంటారు.
B. పెరిగే కాండం చుట్టూ ఏర్పడిన విభాజ్య కణజాలాన్ని పార్శ్వ విభాజ్య కణజాలం అంటారు.
C. మొక్కలోని శాఖలు ఏర్పడివున్న విభాజ్య కణజాలాన్ని కేంబియమ్ కణజాలం అంటారు.

పై ప్రతిపాదనలలో ఏది సరైనది/ఏవి సరైనవి ?

(1) A, B మరియు C
(2) A మరియు B మాత్రమే
(3) C మాత్రమే
(4) A మాత్రమే

**33.** Match the following vitamins with their respective functions :

| *Vitamin* | | *Function* |
|---|---|---|
| A. Vitamin A | I. | Blood clotting |
| B. Vitamin K | II. | Night vision |
| C. Vitamin C | III. | Calcium absorption |
| D. Vitamin D | IV. | Immune system function |

Choose the correct answer :

(1) A-IV; B-II; C-I; D-III

(2) A-I; B-II; C-III; D-IV

(3) A-II; B-I; C-IV; D-III

(4) A-II; B-IV; C-III; D-I

**34.** Match the following :

| | *Elements* | | *Application* |
|---|---|---|---|
| A. | Iron | I. | Hemoglobin |
| B. | Magnesium | II. | Chlorophyll |
| C. | Cobalt | III. | Vitamin $B_{12}$ |
| | | IV. | Lymphocytes |

Choose the correct answer :

(1) A-I; B-II; C-III

(2) A-IV; B-II; C-III

(3) A-I; B-III; C-II

(4) A-III; B-II; C-IV

**35.** Match the compounds mentioned under the left column correctly with the functional groups shown under the right column :

| | | | |
|---|---|---|---|
| A. | Amines | I. | $C-NH_2$ |
| B. | Esters | II. | $C-COO-C$ |
| C. | Alcohols | III. | $C-OH$ |
| D. | Ethers | IV. | $C-O-C$ |

Choose the correct answer :

(1) A-IV; B-III; C-II; D-I

(2) A-III; B-I; C-IV; D-II

(3) A-II; B-IV; C-I; D-III

(4) A-I; B-II; C-III; D-IV

**36.** Why is Archimedes principle used in designing ships and submarines ?

(1) It helps in determining the purity.

(2) It helps in deciding the density of water.

(3) It helps to know the buoyancy of the objects in fluids.

(4) It helps in the motoring of the ships and submarines.

**37.** Which of the following are millets ?

A. Pearl millet B. Finger millet

C. Foxtail millet D. Oats millet

Choose the correct answer :

(1) A, B and C (2) B, C and D

(3) A, B and D (4) A, C and D

**38.** Where should we keep the object on the principal axis in order to get its real image formed at the centre of curvature (C) of the concave mirror ?

(1) At infinity

(2) At the focal point (F)

(3) Between the centre of curvature (C) and focal point (F)

(4) At the centre of curvature (C)

**39.** Which of the following layers of the sphere has Mantle and Crust ?

(1) Lithosphere (2) Troposphere

(3) Stratosphere (4) Thermosphere

**40.** Consider the following statements regarding meristematic tissues :

A. Meristematic tissues at the growing tip of a shoot are called apical meristematic tissues.

B. Meristematic tissues around the edges of the girth of a stem are called lateral meristematic tissues.

C. Meristematic tissues at the branching portion of a plant are called cambium tissues.

Which of the above statements is/are correct ?

(1) A, B and C

(2) A and B only

(3) C only

(4) A only

41. ఈ క్రింది వానిలో ఏ మృత్తిక సేద్యానికి అధిక సారవంతమైనది ?

(1) లోమ్ (2) ఇసుక

(3) బంకమన్ను (4) ఎర్రనేలలు

42. ఒక (1) కిలో యురేనియం విచ్ఛిత్తి ఉత్పత్తి :

(1) $10^{14}$ జోల్స్ శక్తి

(2) $10^{7}$ జోల్స్ శక్తి

(3) $10^{20}$ జోల్స్ శక్తి

(4) $10^{10}$ జోల్స్ శక్తి

43. క్రింది కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సంబంధిత అంశాలలో బిన్నమైన దాన్ని గుర్తించండి :

(1) విండోస్

(2) లైనెక్స్

(3) ఉబుంటు

(4) యం.యస్. ఆఫీస్

44. స్టెమ్ కణాల పరిశోధన ప్రధానంగా ఏ కణాలపై దృష్టిపెడుతుంది ?

(1) శాఖీయ కణాలు (Somatic cells)

(2) సంయోగబీజాలు (Gametes)

(3) పిండ కణాలు (Embryonic cells)

(4) కేంద్రక పూర్వక కణాలు (Prokaryotic cells)

45. జీవ వ్యవస్థలో పాలిశాఖరైడ్‌ల ముఖ్యకర్తవ్యం ఏమిటి ?

(1) జీవ రసాయన చర్యలను ఉత్ప్రేరపరచడం

(2) శక్తి నిలువ

(3) జన్యు పదార్థంగా పని చేయుట

(4) హార్మోనులుగా పని చేయుట

46. మనం గృహోపయోగానికి వాడే సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరాకు సంబంధించి క్రింది వాటిలో ఏది సరైనది ?

(1) AC వోల్టేజి : 230 V; పౌనః పున్యం : 60 Hz

(2) DC వోల్టేజి : 230 V; పౌనః పున్యం : 50 Hz

(3) AC వోల్టేజి : 115 V; పౌనః పున్యం : 50 Hz

(4) AC వోల్టేజి : 230 V; పౌనః పున్యం : 50 Hz

47. పాదరస సమ్మేళనాలు కలిగిన పారిశ్రామిక వ్యర్థాలతో కలుషితమైన చేపలను తినుటవలన కలిగే జబ్బును ఇలా పిలుస్తారు :

(1) మినిమాటా జబ్బు

(2) హాషిమోటో జబ్బు

(3) అస్థికాఠిన్యం (ఆస్టియొస్క్లెరోసిస్)

(4) బ్రైట్స్ జబ్బు

48. భోపాల్ దుర్ఘటనలో విడుదలైన వాయువు :

(1) పొటాషియం ఐసోసైనేట్

(2) మిథైల్ ఐసోసైనేట్

(3) సోడియం ఐసోథయోసైనేట్

(4) ఇథైల్ ఐసోథయోసైనేట్

49. అటవీ హక్కుల చట్టం (యఫ్.ఆర్.ఎ.) 2006, సందర్భంలో ఈ కింది ప్రతిపాదనలను పరిగణించండి :

A. ఈ చట్టం ఉద్దేశ్యం అడవులలో నివసిస్తున్న ఆదివాసీ సమాజానికి, సాంప్రదాయంగా అడవులలో నివసిస్తున్న ఇతరులకు హక్కులు కల్పించడం.

B. భూమి కలిగి ఉండే హక్కు ప్రాథమిక హక్కు.

పై ప్రతిపాదనలలో ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే

(2) A మరియు B రెండూ

(3) B మాత్రమే

(4) A మరియు B రెండూ కావు

50. ఈ కిందివానిలో హైదరాబాద్‌లో ఉన్న, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 క్రింద గుర్తించబడిన ప్రయోగశాల కలిగిన ప్రభుత్వ/సెమి – ప్రభుత్వ ఏజన్సీ ఏది ?

(1) పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ (ఇపిటిఆర్ఐ)

(2) తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి/బోర్డు

(3) యం/యస్ యస్.వి. ఎన్విరో ల్యాబ్స్ మరియు కన్‌సల్టెంట్లు

(4) యం/యస్ స్పెక్ట్రా ఎన్విరోటెక్ ప్రైవేట్ లిమిటెడ్

51. కింది వాటిలో ఏది సంక్షిప్త పదాన్ని తప్పుగా విశదీకరించినది ?

(1) ఐపిసిసి = ఇంటర్‌గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్

(2) యుయన్ఇపి = యునైటెడ్ నేషన్స్ ఇన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్

(3) ఇపిఏ = ఇన్విరాన్‌మెంటల్ పొల్యూషన్ ఏజన్సీ

(4) ఐయుసియన్ = ఇంటర్నెషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్

41. Which of the following soil is more fertile to cultivate ?

(1) Loam (2) Sand
(3) Clay (4) Red soil

42. Fission of 1 kg Uranium generates :

(1) $10^{14}$ Joules of energy
(2) $10^{7}$ Joules of energy
(3) $10^{20}$ Joules of energy
(4) $10^{10}$ Joules of energy

43. Identify the odd one out from the following computer software :

(1) Windows
(2) Linux
(3) Ubuntu
(4) MS Office

44. Stem cell research primarily focuses on which type of cells ?

(1) Somatic cells
(2) Gametes
(3) Embryonic cells
(4) Prokaryotic cells

45. What is the main function of polysaccharides in living systems ?

(1) Catalyzing biochemical reactions
(2) Storage of energy
(3) Acting as a genetic material
(4) Acting as hormones

46. With respect to single-phase power supply for domestic use, which of the following is correct ?

(1) AC voltage : 230 V; Frequency : 60 Hz
(2) DC voltage : 230 V; Frequency : 50 Hz
(3) AC voltage : 115 V; Frequency : 50 Hz
(4) AC voltage : 230 V; Frequency : 50 Hz

47. A disease caused by eating fish contaminated by industrial waste containing mercury compounds is called :

(1) Minamata disease
(2) Hashimoto's disease
(3) Osteosclerosis
(4) Bright's disease

48. The gas released during Bhopal tragedy was :

(1) Potassium isocyanate
